ASBL
LOFT
TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబరు, 2024 సంపుటి 14 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL
LOFT
TS RERA: P02400006761



# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

STARTING AT
₹1.86 Cr

## Nearby Hospitals

- CONTINENTAL HOSPITAL
- LANDMARK HOSPITAL
- HIMAGIRI HOSPITAL
- OMEGA MULTI-SPECIALITY HOSPITAL
- AND MANY MORE




20+
IT Parks

8+
International Schools

11+
Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle

10 mins from — Hitec City

15 mins from — Raidurg Metro Station

30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761



మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

సెప్టెంబరు, 2024 సంపుటి 14 , సంచిక 4

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc







ఘనంగా జరిగిన తెలంగాణ ఎఐ గ్లోబల్ సమ్మిట్ 8వ పేజీలో...



తెలుగు రాష్ట్రాల్లో వరదలు 7 వ పేజీలో...





జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవ వేడుకలు 13వ పేజీలో...









టీటీఏ న్యూయార్క్ ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచార కార్యక్రమం 14వ పేజీలో...




'తానా' ఆటలు 10,11వ పేజీలో...



# మోదీ విదేశీ పర్యటన సక్సెస్

## పోలండ్, సింగపూర్, ఉక్రెయిన్, బ్రూనెలలో పర్యటన




భారత ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల విదేశాల్లో పర్యటించి సరికొత్త రికార్డులను సృష్టించారు. పోలండ్, ఉక్రెయిన్, సింగపూర్, బ్రూనెలలో పర్యటించి సరికొత్త సంచలనాలను సృష్టించారు.

**పోలండ్ పర్యటన**

భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజులు పోలెండ్‌లో పర్యటించారు. అధ్యక్షుడు ఆంద్రెజ్ దుదాతో సమావేశమయ్యారు మన దేశ ప్రధాని ఒకరు పోలెండ్‌ను సందర్శించటం గత నలభై అయిదేళ్లలో ఇదే తొలిసారి. 1955లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1967లో ఇందిరా గాంధీ, 1979లో మొరార్జీ దేశాయ్ ఆ దేశంలో పర్యటించారు. కానీ అప్పటికది సోవియెట్ యూనియన్ ఛత్రచ్ఛాయలో ఏర్పడ్డ వార్సా సైనిక కూటమిలో భాగం. అయితే, 1991లో సోవియెట్ యూనియన్ కుప్పకూలడానికి చాలా ముందే పోలెండ్ బాట మార్చింది. సోవియెట్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన నాటో కూటమి దేశాలకు చేరువైంది. 1999లో నాటోలో చేరింది. 2004లో యూరొపియన్ యూనియన్ (ఈయూ)లో భాగమైంది. ఆ తర్వాత మరెప్పుడూ మన ప్రధానులు ఆ దేశాన్ని సందర్శించ లేదు. ఇప్పుడు ప్రధాని మోదీ ఈ దేశాన్ని సందర్శించి సరికొత్త చరిత్రకు నాంది పలికారు. పోలండ్ రాజధాని వార్సాలో భారతీయ సంతతి ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ' 'దశాబ్దాల క్రితం పలు దేశాలతో సమదూరం పాటించిన భారత్ నేడు అన్ని దేశాలతో అనుసంధానమవుతోంది. అందరి అభివృద్ధినీ కాంక్షిస్తోంది" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనాలి. యుద్ధం మానవాళికి మహా ముప్పు. భారత్ అనాదికాలం నుంచి శాంతినే ప్రవచించిందన్నారు.

**ఉక్రెయిన్‌లో..**

పోలండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి నుంచి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు రైల్లో చేరుకున్నారు. రైల్ ఫోర్స్ వన్ రైల్లో దాదాపు 10 గంటల పాటు ప్రయాణించి కీవ్‌లో అడుగుపెట్టారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆహ్వానం మేరకు భారత ప్రధాని ఆ దేశ పర్యటనకు వెళ్లారు. కీవ్ లోని రైల్వే స్టేషన్‌లో మువ్వన్నెల పతాకాలతో భారత సంతతి ప్రజలు మోదీకి ఘన స్వాగతం పలికారు. ఉక్రెయిన్ లోని ఇస్కాన్ బృందం కూడా స్వాగత కార్యక్రమంలో పాల్గొంది. కీవ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి మోదీ నివాళి అర్పించారు. బాపూజీ ఆశయాలు విశ్వవ్యాప్తమన్న ఆయన.. కోట్లాది మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. మానవాళికి మహాత్ముడు చూపించిన బాటలో నడుద్దామని పిలుపు నిచ్చారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. ఇవి రివాజులో భాగంగా సాగిన పర్యటనలు కానందువల్ల ఈ పర్యటనలకు ప్రాధాన్యం ఏర్పడింది. కీవ్: ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇందుకోసం అన్నివిధాలా సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. యుద్ధం కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపింది. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు.

**సింగపూర్‌లో...**

బ్రూనై పర్యటన ముగించుకొని సింగపూర్ చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. సింగపూర్ హోం, న్యాయ శాఖ మంత్రి కె.షణ్ముగంతోపాటు ప్రవాస భారతీయులు స్వాగతం పలికారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గౌరవార్థం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగపూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు. "భారత్‌లో అనేక సింగపూర్‌లను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ని సాధించేందుకు మనం సహకరించుకోవడం సంతోషంగా ఉంది. మంత్రుల స్థాయిలో నిర్వహించిన చర్చలు ఇందుకు ఓ మార్గనిర్దేశం అవుతాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానిగా లారెన్స్ బాధ్యతలు చేపట్టిన తొలిసారి భేటీ అయ్యామని గుర్తుచేసిన మోదీ.. యువ నాయకత్వంలో సింగపూర్ మరింత పురోగతి సాధిస్తుందని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ, డిజిటలైజేషన్, మొబిలిటీ, తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల్లో సహకరించుకోవడంపై ఇరువురం చర్చించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల తయారీ రంగంలో పరస్పరం సహకరించుకోవాలని భారత్, సింగపూర్ తీర్మానించు కున్నాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల ప్రగతిని నరేంద్ర మోదీ, లారెన్స్ వాంగ్ సమీక్షించారు. సెమీ కండక్టర్లు, డిజిటల్ సాంకేతికతలు, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ రంగంలో పరస్పర సహకారం కోసం భారత్, సింగపూర్ నాలుగు అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేశాయి.

ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా ప్రఖ్యాత సింగపూర్ కంపెనీల సీఈఓలతో సమావేశమయ్యారు. తమ దేశంలో వైమానిక, ఇంధనం, మౌలిక సదుపాయాలు, తయారీ, నైపుణ్యాభివృద్ధితోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు, వ్యాపార అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని సూచించారు.

**బ్రూనైలో పర్యటన**

ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా మోదీ బ్రూనైలో పర్యటించారు. ఈ సందర్భంగా బ్రూనై సుల్తాన్ హసనల్ బొల్కియాతో సమావేశమయ్యారు.

అభివృద్ధి విధానానికి తాము మద్దతు ఇస్తామని, విస్తరణవాదాన్ని తిరస్కరిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. భారత్-బ్రూనై మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు రక్షణ, వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఆహార భద్రత, విద్య, ఇంధనం, అంతరిక్ష సాంకేతికత, ఆరోగ్యం, సంస్కృతి, ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాల వంటి కీలక అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. రెండు దేశాల నడుమ దౌత్య సంబంధాలకు 40 ఏళ్లు నిండుతున్నాయని తెలిపారు. యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద లా ఆఫ్ ద సీ 1982(అన్‌క్లాస్) తరహాలో ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో నౌకలు, విమానాల స్వేచ్ఛా విహారానికి ఒక తీర్మానం ఆమోదించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.





RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS & KID-VENTURE HOMES IN HYDERABAD.
We are participating in the Biggest property expo in the USA
www.GRUHPRAVESH.com
PRESENTS
INDIA PROPERTY EXPO
Santa Clara Sep 14 & 15
Frisco, TX Sep 21 & 22
New Jersey, NJ Sep 28 & 29
Come, Visit Us
NRI FRIENDLY INVESTMENT OPTIONS
EXCITING COMMUNITIES IN THRIVING LOCATION
VELIMELA, KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vourne:14 September: 2024 Issue:4

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# మంత్రి లోకేష్ పర్యవేక్షణలో శరవేగంగా గండ్ల పూడ్చివేత



రాష్ట్ర మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో వరద సహాయ చర్యలు పకడ్బందీగా కొనసాగాయి. బుడమేరు గండ్ల పూడ్చవేత పనులను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి డ్రోన్ లైవ్ ద్వారా లోకేష్ పర్యవేక్షించారు. 2వ గండి పూడ్చివేత పనులు దాదాపు పూర్తయ్యాయి. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి రామానాయుడుతో సమన్వయం చేస్తూ గండ్లు పూడ్చివేత పనులు వేగంగా జరిగేలా మంత్రి లోకేష్ పర్యవేక్షించారు.

విజయవాడను ముంచెత్తిన బుడమేరు గండ్లు పూడ్చివేతలో మంత్రి లోకేష్ కృషి ఫలిస్తోంది. లోకేష్ పర్యవేక్షణలో గండ్ల పూడ్చివేత పనులు శరవేగంగా సాగుతున్నాయి. అటు క్షేత్రస్థాయిలో పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పర్యవేక్షిస్తున్నారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో సింగ్‌నగర్, ఇతర ప్రాంతాల మీద బుడమేరు విరుచుకుపడిరది. వరద ఉధృతి తగ్గడంతో గండ్లను పూడ్చే పనులు ప్రారంభించారు. బుడమేరు గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి లోకేష్ హుటాహుటీన బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతానికి వెళ్లారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ అధికారులతో కలసి మంత్రి లోకేష్ గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. కుడి,ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్ల తీవ్రత, ఎప్పటి లోగా గండ్లు పూడ్చగలం అని పూర్తి వివరాలను అధికారులను అడిగి మంత్రులు లోకేష్, నిమ్మల తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో కనీస మరమ్మత్తుల పనులు కూడా చెయ్యకపోవడమే గండ్లు పడటానికి ప్రధాన కారణమని మంత్రులకు అధికారులు




వివరించారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు.మొదటి గండిని మధ్యాహ్ననికి అధికారులు పూడ్చివేయించారు. మిగిలిన రెండు గండ్ల పూడ్చివేత పనులు కూడా ఒకేసారి చేపట్టాలని మంత్రి లోకేష్ చెప్పారు. వేగవంతంగా చేపట్టేలా అధికారులతో మంత్రులు చర్చించారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రిని యుద్ధప్రాతిపదికన తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను సమన్వయం చేయాల్సి ఉన్నందున, తాను గండ్ల పూడ్చివేత పనులను కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తానని చెప్పి లోకేష్ తిరిగి వచ్చారు. డ్రోన్ ద్వారా జరుగుతున్న పనులను గంట గంటకు తాను నేరుగా సమీక్ష చేస్తానని, ప్రతి గంటకి ఎంత పని జరిగిందో తనకు నివేదించాలని అధికారులను లోకేష్ కోరారు. గండ్లు పూడ్చి పెట్టే పనులు పూర్తి అయ్యే వరకూ క్షేత్ర స్థాయిలో ఉండి పనులు పర్యవేక్షించే బాధ్యతను మంత్రి నిమ్మల తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గండ్ల పూడ్చివేత పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పర్యవేక్షించారు. చంద్రబాబుకు డ్రోన్ లైవ్ వీడియో చూపిస్తూ పనులు జరుగుతున్న తీరు, వేగవంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను వివరించిన వివరించారు.






# ఏపికి అన్నీ విధాలుగా సహాయం అందిస్తాం...కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్






వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీనిచ్చారు. కేంద్ర మంత్రి ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలతోపాటు వరద ప్రభావిత ప్రాంతాల్కైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌ను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు.

ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడినుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. జక్కంపూడి కాలనీ, మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్‌ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూముకు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ వీక్షించారు. తరువాత సీఎం చంద్రబాబుతో కలిసి శివరాజ్‌సింగ్ చౌహాన్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి త్వరగా సాయమందేలా చూస్తామన్నారు.

విజయవాడ నగరంలో ఎవరూ ఊహించని రీతిలో కురిసిన 400 మిమీ వర్షపాతంవల్ల వరద విపత్తు సంభవించిందని.. బుడమేరుకు పడిన గండ్లువల్ల విజయవాడకు క్లిష్టమైన వరద పరిస్థితి తలెత్తిందని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు కలెక్టర్ కార్యాలయాన్నే తన క్యాంపు కార్యాలయంగా మార్చుకొని అధికార బృందానికి నేతృత్వంవహిస్తూ 24గంటలూ శ్రమించి సహాయ కార్యక్రమాలు అమలు చేయడంపట్ల చౌహాన్ ప్రశంసించారు. ఇలాంటి సంక్లిష్టమైన వరద పరిస్థితుల్లో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయడం.. దానికి ముఖ్యమంత్రి నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. వరద పరిస్థితిని కేంద్రం గుర్తించిందని.. రాష్ట్రానికి పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, వైమానిక హెలికాప్టర్లను ప్రధానమంత్రి వెంటనే పంపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ విపత్తు స్పందన బలగాలు కలిసికట్టుగా పనిచేసి వరదబారినపడిన ప్రజలను రక్షించడం, వారి దైనందిక అవసరాలు తీర్చడంలో కృషిచేశాయని మంత్రి పేర్కొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించిన కారణంగానే భారీ ప్రాణనష్టం తప్పిందని.. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేదని మంత్రి అన్నారు. వరద నీటిలో అధికారులు, అనధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కలసి ప్రజాసంక్షేమానికి పనిచేయడం హర్షణీయమన్నారు. వరద విపత్తు ప్రాంతాల బాధ్యతలు ఐఏఎస్‌లకు అప్పగించడాన్ని ప్రశంసించారు. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలపై వరద బాధితుల నుంచి నేరుగా సమాచారం తెలుసుకున్నానని, నిత్యావసరాల్కైన ఆహారం, పాలు, నీరు సకాలంలో అందించినట్టు చెప్పారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా వరద సహాయక చర్యల్లో డ్రోన్లను వినియోగించి ప్రజలకు ఆహారం, మంచినీళ్లు అందించడం గొప్ప ఆలోచన, భేషైన చర్యగా మంత్రి అభివర్ణించారు.

వరద నీరు తగ్గాక పారిశుద్ధ్య కార్యక్రమాలతోపాటు ఫైర్‌ఇంజిన్ల ద్వారా ఇళ్లు, రోడ్లను శుభ్రపరచడం.. అంటువ్యాధులు ప్రబలకుండా యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ.. వీటన్నింటినీ స్వయంగా సీఎం పర్యవేక్షించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బుడమేరు గండ్లు పూడ్చడానికి కేంద్ర రక్షణ బలగాల సహాయం అవసరమన్న సీఎం విజ్ఞప్తిమేరకు త్వరలోనే బలగాలను పంపిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కొనేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. విపత్కర సమయంలో ప్రజలకు అండగా నిలబడటమే ఎన్‌డీఏ ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని.. ఇప్పటికే రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర బృందాలు తమ అంచనాలను కేంద్రానికి సమర్పిస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమైఖ్యంగా సంకట పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించే ప్రయత్నం చేస్తూ దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా ఇలాంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా చర్యలు తీసుకుంటామని శివరాజ్‌సింగ్ చౌహాన్ ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీని 11.90 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి వీలుగా డిజెన్ చేశారని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వివరించారు. అయితే వారంక్రితం కృష్ణా పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో 11 లక్షల 43 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. క్లౌడ్ బరెస్ట్ అయినట్టు ఒకే రోజు విజయవాడ నగరంలో 40 సెం.మీ. వర్షపాతం నమోదైందని వివరించారు.

బుడమేరును సుమారు ఏడు వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో డిజైన్ చేయగా.. 30వేల క్యూసెక్కుల వరకూ నీరు రావడంతో మూడుచోట్ల గండ్లుపడి నగరంలోని పలు లోతట్టు కాలనీలు ముంపునకు గురయ్యాయని సీపం చంద్రబాబు వివరించారు. 2019లో బుడమేరు మరమ్మత్తులకు అయిదు పనులు మాంజూరు చేయగా.. గత ప్రభుత్వం ఆ పనులు నిలిపి వేయడంతో నేడు పలుచోట్ల గండ్లు పడి సంకట పరిస్థితి తలెత్తిందన్నారు. ప్రకాశం బ్యారేజీ సామర్థ్యాన్ని 15 లక్షల క్యూసెక్కులకు పెంచేందుకు ఒక సాంకేతిక బృందంతో అధ్యయనం చేయిస్తున్నామని సీఎం చంద్రబాబు మీడియాకు వివరించారు. అలాగే బుడమేరుకు మరమ్మత్తులతో పాటు ఆధునికీకరణకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ఏటిగట్లను కూడా పటిష్టం చేయనున్నట్లు తెలిపారు. బుడమేరు వరదలతో నగరంలో చాలా కాలనీలు వరద ముంపునకు గురై వేలాది గృహాలు దెబ్బతినడంతో పాటు ఇళ్ళలోని విలువైన సామానులు దెబ్బతిన్నాయని సీఎం చెప్పారు. బుడమేరు గండ్లను పూడ్చేందుకు ఆర్మీ బృందం కూడా రానుందన్నారు. వరదల వల్ల కలిగిన నష్టంపై కేంద్రానికి నివేదిక పంపుతున్నట్టు తెలిపారు. కేంద్ర బృందం కూడా  ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించిందని అన్నారు.

# ఘనంగా జరిగిన తెలంగాణ ఏఐ గ్లోబల్ సమ్మిట్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు రోజుల పాటు నిర్వహించిన ఏఐ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. ఏఐ నిపుణులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమల ఆవిష్కర్తలు, విద్యావేత్తల నుంచి భారీ స్పందన లభించింది. ఈ రంగంలోని అనని విభాగాల నుంచి ఏఐ భవిష్యత్‌ను సదస్సు ఆవిష్కరించింది.



**డి. శ్రీధర్ బాబు**
**ఐటి, పరిశ్రమల మంత్రి, తెలంగాణ**

అంతర్జాతీయ కృత్రిమ మేధ సదస్సుకు హైదరాబాద్ వేదికైంది. సదస్సును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొత్త ఆవిష్కరణలు ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయి. అవి ఆశలతో పాటు భయాన్నీ తీసుకొస్తాయి. విప్లవాత్మక మార్పులకు హైదరాబాద్ మాదిరిగా ఏ నగరమూ సిద్ధంగా లేదు. ఏఐ ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేశాం. నాస్కామ్ సహకారంతో ఏఐ ఫ్రేమ్ వర్క్‌కు రూపకల్పన జరుగుతుంది. ఆవిష్కరణలకు పారిశ్రామిక నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిచేస్తోంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రతిఒక్కరికీ కృత్రిమ మేధస్సుని అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచి కృత్రిమ మేధ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 2వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల్లో ఏర్పాటు చేసే ఏఐ సిటీ లోగోను సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ప్రపంచం నలుమూలల నుంచి కృత్రిమ మేధ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరైన సదస్సులో సమాజంపై ఏఐ ప్రభావం నియంత్రణ, సవాళ్లపై సదస్సులో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధిదశలో ఉన్న వినూత్న ప్రాజెక్టులను ఇందులో ప్రదర్శించారు.

రెండో రోజు కార్యక్రమాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ప్రారంభించారు. తెలంగాణ యుత కోసం నైపుణాభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించడమే లక్ష్యంగా సదస్సులో చర్చలు జరిగాయి. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న సర్కార్ ఏఐ, ఏఐ అనుమంధ రంగాలకు చెందిన దాదాపు 20 కంపెనీలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది. ప్రతిఒక్కరికీ కృత్రిమ వేధస్సును అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల నుంచి ఈ రంగంలో పేరొందిన ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 2వేల మంది హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో, ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా మేథోమథనం జరిగింది. సమాజంపై ఏఐ ప్రభావం నియంత్రణ, సవాళ్లపై సదససులో చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే పరిశోధనలు, స్టార్టప్ డెమోలు, అభివృద్ధి దశలో ఉన్న వినూత్న ప్రాజెక్టలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, టాస్క్, హైసీయాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పది వేల మందికి ఏఐతో పాటు ఇతర సాంకేతక రంగాల్లో శిక్షణ అందించనున్నారు. యువతను అత్యాధునిక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం, టెక్ ఎకసిస్టమ్‌లో ఆవిష్కరణల వృద్ధికి ఈ ఒప్పందరం దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

ఏఐలో గ్లోబల్ లీడర్‌గా తెలంగాణ సత్తా చాటనుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. రెండో రోజు సెషన్ ప్రారంభిన అనంతరం మాట్లాడుతూ డేటా గోప్యత, నైతిక విలువల్లో పూర్తిగా పారదర్శకంగా ఉంటామని చెప్పారు. సాంకేతికత పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతేకాకుండా ఏఐ-ఆధారిత పాలన, పాఠశాలల్లో ఇంటర్నెట్ విద్యాబోధన, యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం ఏఐ పట్ల రాష్ట్ర నిబద్ధతతను చాటుతుందని పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలను అంది పుచ్చుకోవడం ద్వారా తెలంగాణను ట్రిలియన్ దర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఏఐ సిటీలోకి అంతర్జాతీయ దిగ్గజ సంస్థ తొలి అడుగు వేసింది. ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాల కార్యాలయం నిర్మిస్తామని ప్రపంచ వాణిజ్య కేంద్రం అసోసియేషన్ డబ్ల్యూటీసీఏ ముందుకొచ్చింది. ఈ మేరకు హెచ్ఐసీసీలో నిర్వహించిన అంతర్జాతీయ ఏఐ సదస్సులో రాష్ట్రప్రభుత్వంతో డబ్ల్యూటీసీ ఒప్పందం కుదుర్చుకుంది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పంద పత్రాలను రాష్ట్ర ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, డబ్ల్యూటీసీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాబిన్ వాన్ పుయెన్‌బ్రోక్, డబ్ల్యూటీసీ ఛైర్మన్ వరప్రసాద్‌రెడ్డిలు మార్చుకున్నారు. కార్యక్రమంలో డబ్ల్యూటీసీ వైస్ ప్రెసిడెంట్ భార్గవ శ్రీవారి, డబ్ల్యూటీసీ డైరెక్టర్ వంశీకృష్ణ, ఐటీ మంత్రి సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీలో డబ్ల్యూటీసీఏ ఆధ్వర్యంలో మిలియన్ స్వేర్ ఫీట్లతో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించేలా అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రపంచ ఏఐ మార్కెట్‌ను తెలంగాణ వైపు మళ్లించడంలో తొలి అడుగు పడిందని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఏఐ సిటీలో డబ్ల్యూటీసీ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామని అన్నారు. ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు వందల కంపెనీలు ముందుకొస్తాయని వివరించారు. తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగులని నియమించుకుంటాయని తెలిపారు.




# అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కమలా హారిస్ దూకుడు

ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5వ తేదీన జరగనున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలు ప్రచారాన్ని రోజురోజుకూ ముమ్మరం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు అంటే రూ.8400 కోట్లు ఖర్చు చేయనున్నట్లు అక్కడి విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికి అయ్యే ఖర్చుల కోసం పార్టీలు దాతల నుంచి భారీగా నిధులను సేకరిస్తున్నాయి. మరోవైపు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్, రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పోటాపోటీగా దూసుకుపోతున్నారు. ఎప్పటికప్పుడు ట్రంప్‌పై కమల పైచేయి సాధిస్తూనే ఉన్నారు. ఇండో-అమెరికన్లు అధికంగా ఉండే పలు రాష్ట్రాలోని ఓటర్లు కమలకు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

తాజాగా "హిందూస్ ఫర్ అమెరికా ఫస్ట్" అనే సంస్థ తమ పూర్తి మద్దతును మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రకటించింది. అంతేకాకుండా కీలకమైన రాష్ట్రాలైన పెన్సిల్వేనియా, జార్జియా , నార్త్ కరోలినాలో డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉత్సవ్ సందుజా తెలిపారు. కమల అమెరికా అధ్యక్ష ఎన్నికల గెలుపొందితే.. భవిష్యత్తులో భారత-అమెరికా సంబంధాలు అస్థిరంగా మారుతాయని వ్యాఖ్యానించారు. "కమల అమెరికా ప్రెసిడెంట్ అయితే పలు కీలకమైన పదవుల్లో ఆమె నియమించే వ్యక్తుల వల్ల ఆసియా-అమెరికా ఓటర్లపై తీవ్ర ప్రభావం ఎదుర్కొనున్నారు. ఇప్పటికే ప్రెసిడెంట్ జోబైడె ప్రభుత్వం దేశసరిహద్దు భద్రత, వలసదారులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వలసలు పెరగటం వల్ల క్రైం రేటు పెరిగింది. మైనార్టీలు ముఖ్యంగా ఆసియా-అమెరికా వ్యాపారులు ప్రతికుల ప్రభావాలు ఎదుర్కొంటున్నారు' అని అన్నారు. 'డొనాల్డ్ ట్రంప్ మాత్రం వలస విధానాలు అమలు చేయటంలో పక్కాగా ఉంటారని తెలిపారు. భారత్ నుంచి రక్షణ, టెక్నాలజీ, సహకారం పెంచుకోవటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ట్రంప్ భారత అనుకూలవాది. భారత ప్రధాని నరేంద్ర మోదీతో సంబంధాలను పెంపొందించుకోగలిగారు. భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో అద్భుతమైన సంబంధాన్ని పెంపొందించుకోగలిగారని, చైనాపై భారత్‌ను ఢీకొనేందుకు వీలుగా అనేక రక్షణ ప్రాజెక్టులకు సహకరించారు. చైనాను భారత్ ఢీకొనేందుకు వీలుగా అనేక రక్షణ ప్రాజెక్టులకు సహకరించారు. భారత ప్రభుత్వం, ప్రజల గురించి కమల అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. అయితే ట్రంప్ మాత్రం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదు. భారత్-అమెరికా సంబంధాలకు కమల అస్థిరత కలిగిస్తారు" అని అన్నారు.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కమలా హారిస్‌కు ప్రజల నుంచి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఆగస్టు నెలలో ఆమెకు 30 లక్షల మంది దాతల నుంచి 361 మిలియన్ డాలర్ల(రూ.3,030 కోట్లు) విరాళాలు లభించాయి. ఈ విషయం కమలా హారిస్ ప్రచార బృందం వెల్లడించింది.ఒక్క ఆగస్ట్ నెలలోనే కమలా హారిస్.. 36.1 కోట్ల డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3 వేల కోట్ల విరాళాలను సేకరించారు. దాదాపు 30 లక్షల మంది దాతలు కమలా హారిస్‌కు విరాళాలు ప్రకటించారు. అయితే ఆగస్ట్ నెలలో ట్రంప్‌కు వచ్చిన విరాళాల కంటే రెట్టింపు విరాళాలను కమలా హారిస్ పొందినట్లు తెలుస్తోంది. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ కొనసాగుతోంది. ఇక ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. డొనాల్డ్ ట్రంప్ కంటే భారీగా విరాళాలు సేకరించడంలో ముందు వరుసలో ఉన్నారు. ఇక మద్దతు కూడా భారీగా ఉంటోంది





అమెరికా అధ్యక్ష పదవి రేసులో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు పెరుగుతోంది. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే ఎఫ్.కెన్నెడీ కుటుంబీకుడొకరు డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థిగా అధ్యక్ష పదవి పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు కూడా ఆయన వెల్లడించారు. అధ్యక్షుడు బైడెన్ ఎన్నికల రేసు నుంచి తప్పుకుని, భారత సంతతికి చెందిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ను బలపరిచాక డెమొక్రటిక్ పార్టీ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతుండగా, ట్రంప్ ప్రచారంలో వెనుకబడ్డారు. పలు కీలక రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయం కూడా హారిస్‌కు అనుకూలంగా మారింది. ఈ పరిస్థితుల్లో ట్రంప్‌నకు రాబర్ట్ ఎఫ్.కెన్నెడీ జూనియర్ మద్దతు ప్రకటించడం రిపబ్లికన్ పార్టీలో కొత్త ఉత్సాహం నింపినట్లయింది. ఇటీవలి వరకు ట్రంప్ విధానాలను ఆయన బహిరంగంగానే తప్పుబట్టారు. అనుచరగణాన్ని ఆయన పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. ట్రంప్ కూడా..అధ్యక్ష రేసులో అత్యంత తీవ్ర వామపక్ష భావాలు కలిగిన వ్యక్తిగా రాబర్ట్ ఎఫ్.కెన్నడీని

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు పెరుగుతున్న మద్దతు

విమర్శించారు. తాజాగా తన నిర్ణయాన్ని సమర్థించుకుంటూ రాబర్ట్ ఎఫ్.కెన్నెడీ.. 'ప్రస్తుతం జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధం భవిష్యత్తు తరాలపై జరుగుతున్న యుద్ధం..దీనిని వెంటనే ఆపాలి. అందుకే ట్రంప్‌కు మద్దతిస్తున్నా'అని ప్రకటించారు. రాబర్ట్ నిర్ణయాన్ని కెన్నడీ కుటుంబంలోని ఐదుగురు ప్రముఖులు తీవ్రంగా తప్పుబట్టారు.

మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్‌కే భారత హిందూ సమాజం జై కొట్టింది. ఈ మేరకు తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉంటేనే భారత్ అమెరికా మధ్య సత్సంబంధాలు ఉంటాయని.. కమలా హారిస్ అధికార పీఠం ఎక్కితే అలాంటి పరిస్థితి ఉండదని పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్‌లలో.. హిందూస్ ఫర్ అమెరికా ఫస్ట్ అనే సంస్థ డొనాల్డ్ ట్రంప్‌కే మద్దతు ప్రకటించింది. ఈ మేరకు హిందూస్ ఫర్ అమెరికా ఫస్ట్ సంస్థ ఛైర్మన్ ఉత్సవ్ సందూజా కీలక ప్రకటన చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైతే భారత్‌తో అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతాయని వెల్లడించారు. అయితే కమలా హారిస్ అధికారంలోకి వస్తే మాత్రం భారత్ అమెరికా సంబంధాలు అస్థిరంగా మారతాయని అంచనా వేశారు. ఈ హిందూస్ ఫర్ అమెరికా ఫస్ట్ సంస్థలో ఆసియా-అమెరికాకు సంబంధించిన వ్యాపారవేత్తలు ఉన్నారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయితే భారత్‌కు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని ఉత్సవ్ సందూజా చెప్పారు. రక్షణ, సాంకేతిక అంశాలకు సంబంధించి భారత్‌కు మంచి జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీతో మంచి అనుబంధమే ఉందని.. ఆయన అధికారంలోకి వస్తే చైనా కంటే భారత్‌కే ఎక్కువ ప్రాజెక్టులు ఇచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. హిందువుల జనాభా ఎక్కువగా ఉండే జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, మిచిగాన్, ఆరిజోనా, నెవాడ ప్రాంతాల్లో డొనాల్డ్ ట్రంప్‌కు అనుకూలంగా తాము ప్రచారం చేస్తామని ఉత్సవ్ సందూజా స్పష్టం చేశారు. ట్రంప్ నాయకత్వంలో భారత్-అమెరికా సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కమలా హారిస్‌పై పైచేయి సాధించాలనే ఉద్దేశంతో ట్రంప్ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ తన అధ్యక్ష డిబేట్‌కు సన్నద్ధం కోసం మాజీ డెమొక్రటిక్ నేత తులసి గబ్బర్డ్ సాయం తీసుకుంటున్నారని న్యూయార్ టైమ్స్ కథనం వెల్లడించింది.

# డిట్రాయిట్‌లో తానా మహాసభలు..కమిటీల నియామకం




**డిట్రాయిట్లో 2025, జూలైలో నిర్వహించే తానా కాన్ఫరెన్స్ 2025కి రంగం సిద్ధమైంది. నోవీ సబర్బన్ షో ప్లేస్ లో జరిగే ఈ కాన్ఫరెన్స్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కాన్ఫరెన్స్ ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేసినట్లు కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ చాపలమడుగు తెలిపారు. తానా, డెట్రాయిట్ తెలుగు అసోసియేషన్ (డిటిఎ), శ్రీ వెంకటేశ్వర దేవాలయం, శ్రీ షిర్డీ సాయి సంస్థాన్ మరియు ఇండియా లీగ్ ఆఫ్ అమెరికాలో పలు నాయకత్వ బాధ్యతలో పాటు, తానా 2005, 2015 సమావేశాలు, డిటిఎ 25వ, 40వ వార్షికోత్సవాలు సమర్ధవంతంగా నిర్వహించిన అనుభవం ఉన్న ఈ కమిటీ సభ్యులు, సెప్టెంబర్ 2024 చివరి నాటికి ప్రణాళిక నివేదికను అందిస్తుందన్నారు.**

అలాగే అక్టోబర్ 19, 2024న కిక్ఆఫ్ ఈవెంట్ ను కూడా నిర్వహించాలని భావిస్తున్నట్లు ఉదయ్ కుమార్ చాపలమడుగు తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ కు వాలంటీర్లుగా పనిచేయాలనుకునేవారు www .tanaconference.org ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చని కూడా ఆయన తెలిపారు.

**కాన్ఫరెన్స్ ప్రణాళిక కమిటీలో సభ్యులు వీరే:**

గంగాధర్ నాదెళ్ల (ఛైర్మన్) – నిధుల సేకరణ
శ్రీనివాస్ కోనేరు (కెవికె) (కో–కోఆర్డినేటర్)– ఆర్థిక, ఆదాయ విభాగాలు
సునీల్ పాంత్ర (కాన్ఫరెన్స్ డైరెక్టర్) – సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు
కిరణ్ దుగ్గిరాల (కార్యదర్శి) – ప్రణాళికా సమన్వయం
జోగేశ్వరరావు పెద్దిబోయిన (కోశాధికారి) – వేదిక, హోటళ్లు మరియు భోజన ఏర్పాట్లు
నీలిమ మన్నె (తానా ఉత్తర ప్రాంత ప్రతినిధి) – పోటీలు, అలంకరణలు, మహిళలు, మరియు పిల్లల కార్యకలాపాలు.




# తానా టి7 ఉమెన్స్ క్రికెట్ టోర్నమెంట్ లో సత్తా చాటిన మహిళలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహిళలకోసం నిర్వహించిన టి7 ఉమెన్స్ క్రికెట్ పోటీల్లో మహిళలు తమ ప్రతిభను కనబరిచి అందరి ప్రశంసలను అందుకున్నారు. ఆగస్టు 25వ తేదీన నార్త్ కరోలినాలోని కన్‌కోర్డ్‌లో ఉన్న కెజిఎఫ్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజుగా 150 డాలర్లను నిర్ణయించింది. విజేతలకు 275 డాలర్లు, రన్నర్‌కు 150 డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇస్తున్నట్లు ప్రకటించింది. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.

తానా టి7 మహిళల క్రికెట్ టోర్నమెంట్ లో మహిళా క్రికెటర్ల అద్భుతమైన నైపుణ్యాలు, ప్రతిభను చూసి చాలామంది వారిని హుషారు పరిచారు. క్రీడలపై ఉన్న అభిరుచితో తమ కుటుంబ బాధ్యతలను ఓవైపు చూసుకుంటూనే మరోవైపు తమ క్రీడా ప్రతిభను అవకాశం వచ్చినప్పుడు ప్రదర్శిస్తూ ఉన్నారు. తానా నిర్వహించి ఈ ఉమెన్స్ క్రికెట్ టోర్నమెంట్ లో కూడా మహిళలు తమ ప్రతిభను చాటారు. ఈ టోర్నమెంట్ లో 8 టీమ్‌లు పాల్గొన్నాయి. శ్రీనాథ్ దేవర సెట్టి, శరత్ కామెంటరీ అందరినీ ఆకట్టుకుంది. ఈ పోటీల్లో విజేతలుగా స్మైలింగ్ స్ట్రైకర్స్, రన్నర్స్‌గా మాస్టర్ బ్లాస్టర్ నిలిచాయి. ఈ పోటీలకు వలంటీర్లుగా హాసిని నాగుబోయిన, శ్రీజ వంగల, కీర్తన కొత్తపల్లి వ్యవహరించారు. తానా మహిళా నాయకులు మాధురి ఏలూరి, అనూరాధ గుంటుబోయిన, అమూల్య కుదుపూడి, వసంత కావూరి తదితరులు ఈ పోటీల విజయవంతానికి సహకరించారు.

డాక్టర్ సుధ ఈడుపుగంటి (డెంటిస్ట్), పినివిల్లె డెంటల్ స్టూడియో, రియల్టర్ బాలాజీ తాతినేని, రియల్టర్ మోహన్ దగ్గుబాటి ఈ పోటీలకు స్పాన్సర్లుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తానా ఇలాంటి పోటీలను మహిళలకోసం ప్రత్యేకంగా నిర్వహించాలని కోరారు. బ్యాడ్మింటన్, పికెల్ బాల్, త్రోబాల్ టోర్నమెంట్‌ను మహిళలకోసం కూడా నిర్వహిస్తున్నట్లు తానా నాయకులు ప్రకటించారు.

# యువ క్రీడా ప్రతిభను చాటిన తానా టి7 కిడ్స్ క్రికెట్ టోర్నమెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) క్రికెట్ పోటీల్లో యువ క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో తానా టి7 కిడ్స్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసింది. ఆగస్టు 24వ తేదీన నార్త్ కరోలినాలోని కన్‌కోర్డ్‌లో ఉన్న కెజిఎఫ్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరిగాయి. రెండు విభాగాల్లో ఈ పోటీలు




జరిగాయి. 9,10,11 వయస్సుకల వారికి, 12,13,14 వయస్సు కల పిల్లలకు విడివిడిగా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజుగా 100 డాలర్లను నిర్ణయించింది. విజేతలకు 200 డాలర్లు, రన్నర్‌కు 150 డాలర్ల క్యాష్ ప్రైజ్ ఇస్తున్నట్లు ప్రకటించింది.

ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు ఎంతోమంది యువ క్రీడాకారులు ఉత్సాహం చూపించారు. వారి క్రీడా ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. వివిధ చోట్ల ఉన్న యువ క్రికెట్ క్రీడాకారులంతా తానా జెర్సీలతో ఆడుతూ ఉంటే వచ్చినవారు చప్పట్లతో వారిని ఉత్సాహపరచడం విశేషం. గ్రౌండ్ ని తానా క్రీడల జెండాలు తో అలంకరించటం విశేషం.

ఛార్లెట్‌లో మొదటిసారిగా ఇలాంటి పోటీలను నిర్వహించినందుకు నిర్వాహకులను అందరూ అభినందించారు.

తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి ఆధ్వర్యంలో తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, పట్టాభి కంఠమనేని, అన్నె రమణ, వలంటీర్లు వెంకీ అడుసుమిల్లి, చందు బచ్చు, గోపి పాములపాటి, రఘు వీరమాచనేని, శ్రీధర్ నాగు బోయిన, సతీష్ నాగ భైరవ, సాయి కిలారు, వెంకట క్రిష్ణ తదితరులు ఈ పోటీల విజయవంతానికి కృషి చేశారు.



## తానా మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా "కాంకరర్స్" జట్టు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) నార్త్ కరోలినా రాలే విభాగం ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతగా కాంకరర్స్ టీమ్ నిలిచింది. రన్నర్స్ గా ట్రైడెంట్ జట్టు నిలిచింది. బెస్ట్ బౌలర్‌గా వంశీ కృష్ణ నార్నె, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా అభివర్ష్ పెద్దిరెడ్డి, ఎంవిపిగా యశ్వంత్ నాగండ్ల, బెస్ట్ అంపైర్ ఉపేంద్ర నిమ్మలలు బహుమతులు అందుకున్నారు. తానా అప్పలాచియాన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రాజేష్ యార్లగడ్డ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, వినోద్ కాట్రగుంటకు, వంశీ కట్టా, మిథున్ సుంకర, ప్రకాష్, ఫౌండేషన్ ట్రస్టీ రామకృష్ణ అల్లు, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని తదితరులు పాల్గొన్నారు.







## ఛార్లెట్ లో తానా బ్యాక్ ప్యాక్ కార్యక్రమం విజయవంతం

## 300 మందికి పైగా పిల్లలకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతి ఏటా బ్యాక్‌ప్యాక్ పేరిట చిన్నారులకు స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. తమను ఆదరించిన అమెరికాలోని కమ్యూనిటీకి తమవంతుగా సేవలందించాలన్న ఉద్దేశ్యంతో తానా ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమాన్ని ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కూడా బ్యాక్‌ప్యాక్ కార్యక్రమాన్ని తానా నాయకులు చేపట్టారు. ఛార్లెట్‌లో ఆగస్టు 22వ తేదీన క్లియర్ క్రీక్ ఎలిమెంటరీ స్కూల్‌లోని పేద పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. బ్రన్స్ ఎవెన్యూ ఎలిమెంటరీ స్కూల్ లోని పిల్లలకు కూడా స్కూల్ బ్యాగ్ లను అందజేశారు. ఈ బ్యాక్ ప్యాక్ కార్యక్రమం కింద దాదాపు 300కు పైగా బ్యాగ్ లను పిల్లలకు అందజేశారు. ఇందులో క్రేయాన్స్, ఎరేజర్స్, పెన్సిల్, షార్పనర్స్, పెన్నులు తదితర వస్తువులను కూడా కలిపి అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఛార్లెట్ లోని తానా నాయకులు పలువురు పాల్గొన్నారు. తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగమల్లేశ్వర పంచుమర్తి, తానా ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ ఠాగూర్ మల్లినేని, తానా టీమ్ స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, పట్టాభి కంఠమనేని, రమణ అన్నే, సతీష్ నాగభైరవ, పార్థ సారథి గునిచెట్టి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు, టీచర్లు మాట్లాడుతూ, తానా కమ్యూనిటీకి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. తానా బ్యాక్ ప్యాక్ కింద తమ స్కూల్ ను ఎంపిక చేసుకుని పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను పంపిణీ చేసినందుకు వారు స్థానిక తానా నాయకులకు ధన్యవాదాలు చెప్పారు. పిల్లల తల్లితండ్రులు కూడా తానాకు తమ అభినందనలు తెలియజేశారు.

## తానా మిడ్ అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ విజయవంతం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియాలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ పోటీల్లో పాల్గొనేందుకు పలువురు ఉత్సాహం చూపించారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లలను ఈ పోటీలకోసం తీసుకువచ్చారు. పిల్లలు చూపించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. నిర్వాహకులు కూడా తగిన ఏర్పాట్లు చేయడంతో చదరంగం పోటీలు చక్కగా సాగాయి. వచ్చినవారు ఏర్పాట్లను చూసి నిర్వాహకులను అభినందించారు. ఈ టోర్నమెంట్‌కు డ్కెరెక్టర్‌గా జాషువా మిల్టన్ ఆండర్సన్ వ్యవహరించారు. ఈ టోర్నమెంట్‌ను ఫణి కంతేటి ఆర్గనైజ్ చేశారు. తానా నాయకులు రవి పొట్లూరి (బోర్డ్ డ్కెరెక్టర్), నాగ పంచుమర్తి (స్పోర్ట్స్ కోఆర్డినేటర్), వెంకట్ సింగు (మిడ్-అట్లాంటిక్ రీజినల్ కోఆర్డినేటర్) ఈ పోటీల విజయవంతానికి కృషి చేశారు. ఈ పోటీలకు రంజిత్ మామిడి, నాయుడమ్మ యలవర్తి, వెంకట్ ముప్పా, విశ్వనాథ్ కోగంటి, కృష్ణ నందమూరి, గోపి వాగ్వాలా, ప్రసాద్ క్రోతపల్లి. ప్రసాద్ కస్తూరి, సంతోష్ రౌతు వలంటీర్లుగా వ్యవహరించారు.

**చెస్ టోర్నమెంట్ విజేతలు:**

ఈ చెస్ టోర్నమెంట్‌లో విజేతల వివరాలను ప్రకటించారు. ప్రణవ్ కంతేటి, సిద్ధార్థ్ బోస్, లలిత్ కృష్ణ ఉప్పు, అఖిల్ కపలవాయి, అద్వైత్ ఆదవ్ వాసుదేవ్, దేబబ్రత చౌధురి, సజీవ్ సింగారవేలు, సాయిశ్రీసమర్థ పెన్నేటి, సహర్ష నన్నపనేని, ర్యాన్ బుచా, రేయాన్ష్ రెడ్డి ఎల్ల, జోసెఫ్, ఆద్య తాతి విజేతలుగా నిలిచారు.



# అమెరికాలో రాహుల్ గాంధీకి ఆత్మీయ స్వాగతం



భారత్–అమెరికా సంబంధాల బలోపేతానికి కృషి చేస్తానని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ముగిసిన తరువాత రాహుల్ గాంధీ అమెరికా పర్యనకు వెళ్లడం ఇదే తొలిసారి కావడంతో రాహుల్ అమెరికా టూర్‌కి ప్రాధాన్యత ఏర్పడిరది. దీనిపై రాహుల్ గాంధీ స్పందించారు. ప్రవాస భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యుల నుంచి డల్లాస్‌లో లభించిన ఆత్మీ స్వాగతానికి సంతోషిస్తున్నాను. అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఆత్రుతతో ఎదురు చూస్తున్నాను. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటనలో కృషి చేస్తాను అని పేర్కొన్నారు. సెప్టెంబర్ 8వ తేదీన డల్లాస్‌లో, 9–10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో పర్యటన జరగనుంది. ఈసారి పర్యటనలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, థింక్ ట్యాంక్ ప్రతినిధులు,సాంకేతిక నిపుణులు, వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఆయన విద్యార్థులు, విద్యావేత్తలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది.







# ఘనంగా అప్త 16వ వార్షికోత్సవం

అమెరికన్ ప్రొగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (అప్త) 16వ వార్షికోత్సవం వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో డ్రోమవల్లలో ఘనంగా నిర్వహించారు. ముగింపు రోజున శ్రీనివాస కళ్యాణం, ఫ్యాషన్ షో, కోటి సంగీత విభావరి వంటి కార్య క్రమాలను ఏర్పాటు చేశారు. అప్త కు సేవలకు గానూ కోట సుబ్బును సత్కరించారు. నటుడు పృథ్వికి హాస్య నట కేసరి బిరుదును అందజేశారు. బిజినెస్, మాట్రిమోనియల్ సదస్సులో పలువురు పాల్గొన్నారు. వేడుకలు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కన్వీనర్ దంగేటి కిషోర్ ధన్యవాదాలు తెలిపారు. బ్యాంక్వెట్ విందులో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, డా.ఉదయశంకర్, డా. చక్రరావు, సంగీత దర్శకుడు కోటి, నటుడు పృథ్వీరాజ్, బండి శివశంకర్ రణధీర్, ఆలివ్ స్వీట్స్ దొరరాజు తదితరులను ఆప్త పురస్కారాలతో సత్కరించారు. వేడుకల నిర్వహణను కార్యదర్శి పద్యాల గోపీచంద్, సంస్థ అధ్యక్షుడు ముద్రగెడ త్రినాథ్, ఆప్త కార్యదర్శి నరహరిశెట్టి హిమబిందు, బీఓడీ ఛైర్మన్ సీరం సూర్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు. వేడుకల విజయవంతానికి కార్యదర్శి పద్యాల గోపీచంద్, సంస్థ అధ్యక్షుడు ముద్రగెడ త్రినాథ్, ఆప్త కార్యదర్శి నరహరిశెట్టి హిమబిందు, బోర్డ్ ఛైర్మన్ సీరం సూర్యనారాయణ తదితరులు కృషి చేశారు

# అమెరికా - నెబ్రాస్కాలో అధికారికంగా దీపావళి వేడుకలు



భారతీయ విశిష్ట పండుగ దీపావళి పండుగను అధికారికంగా గుర్తించడంతోపాటు, అక్టోబర్ 28 నుంచి నవంబర్ 2 వరకు దీపావళి వారంగా గుర్తిస్తున్నట్లు నెబ్రాస్కా రాష్ట్ర గవర్నర్ జిమ్ పిల్లెన్ కార్యాలయం ప్రకటించింది. అలాగే అక్టోబర్ నెలను నెబ్రాస్కా రాష్ట్రంలో హిందూ హెరిటేజ్ మాసంగా కూడా గుర్తిస్తున్నట్లు ప్రకటనలో తెలియజేశారు. తరతరాలు గా వస్తున్న హిందూ సాంస్కృతిక వారసత్వం, సనాతన ధర్మం, సంస్కృతి మరియు సంప్రదాయాల పరిరక్షణతోపాటు దీపావళి వేడుకలను ఉల్లాసంగా జరుపుకోవడం కోసం అమెరికాలోని భారతీయ హిందూ సంఘం చేసిన గొప్ప కృషి వల్ల ఇది సాధ్యమైంది. నెబ్రాస్కా రాష్ట్రంలోని హిందూ సోదరులంతా దీపావళి వేడుకలను మరియు హిందూ వారసత్వ నెల ఉత్సవాలను మీ కుటుంబంతో, స్నేహితులతో పాటు కమ్యూనిటీతో ఘనంగా జరుపుకోవాలని హిందూ నాయకులు కోరారు.


నెబ్రాస్కా స్టేట్ క్యాపిటల్ బిల్డింగ్ లింకన్‌లో వార్నర్ లెజిస్లేటివ్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో భారతీయ సంస్కృతీ గొప్పతనాన్ని తెలియజేస్తూ, దీపావళి పండుగ ప్రాముఖ్యతపై ప్రసంగించిన డాక్టర్ ఫణి తేజ్ ఆదిదం గారికి హిందువుల తరపున హృదయ పూర్వక ధన్యవాదములను తెలియజేశారు. అలాగే అధికారికంగా ఈ పండుగకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి మల్లికా జయంతి, కొల్లి ప్రసాద్, నవీన్ కంటెం, డాక్టర్ ఫణి తేజ్ ఆదిదం, వెంకట్ జయంతి, రాజా కోమటిరెడ్డి, టాటారావు కోసూరి, అనిల్ పోతినేని, తపన్ దాస్, శ్కలేందర్, అరుణ్ కుమార్ పాండిచ్చేరి, దేవిక పాండిచ్చేరి, మాధవి, పీయూష్ శ్రీవాస్తవ్, ప్రవీణ్ గుమ్మడవల్లి, శ్రీపత్ కాంబ్లే, రామకృష్ణ కిలారు తదితరులు విశేషంగా కృషి చేశారు. అధికారికంగా ప్రకటన రావడం పట్ల పలువురు కమ్యూనిటీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# NATS చికాగోలో దిగ్విజయంగా నాట్స్ క్రికెట్ టోర్నమెంట్




అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా చికాగోలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించింది. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 150 మందికి పైగా క్రికెటర్లు తమ క్రీడా ప్రతిభను చాటేందుకు పోటీపడ్డారు. ఎస్.ఆర్.కె టీం ఈ టోర్నమెంట్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. ఇందులో అద్భుతంగా ఆడిన ఆటగాళ్లను, రన్నరప్‌గా నిలిచిన లయన్స్ టీంను నాట్స్ అధ్యక్షులు మదన్ పాములపాటి అభినందించారు. నాట్స్ చికాగో విభాగం క్రికెట్ టోర్నమెంట్‌ను చక్కగా నిర్వహించినందుకు నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, టోర్నమెంట్ నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నాట్స్ కార్యవర్గ సభ్యుడు శ్రీహరీష్ జమ్ముల, చికాగో చాప్టర్ సమన్వయకర్త వీర తక్కెళ్లపాటి లు చక్కటి ప్రణాళిక, సమన్వయంతో ఈ టోర్నమెంట్ నిర్వహించారని స్థానిక తెలుగు వారి మంచి ప్రశంసలు లభించాయి.

ఈ టోర్నమెంట్ నిర్వహణలో చికాగో చాప్టర్ టీమ్ నుంచి నరేంద్ర కడియాల, అంజయ్య వేలూరు, చెన్నయ్య కంబాల, నవీన్ జరుగుల, సింధు కంఠంనేని, గ్రహిత బొమ్మిరెడ్డి, ప్రియాంక పొన్నూరు తదితరులు కీలక పాత్ర పోషించినందుకు వారికి నాట్స్ నాయకత్వం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. నాట్స్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిడికిటి, నాట్స్ కార్యవర్గ సభ్యులు ఆర్కే బాలినేని, ఇమ్మాన్యుయేల్ నీల, నాట్స్ మాజీ కార్యవర్గ సభ్యుడు కృష్ణ నిమ్మగడ్డ, నాట్స్ మాజీ బోర్డ్ డైరెక్టర్లు మూర్తి కొప్పాక, శ్రీనివాస్ అరసాడ, శ్రీనివాస్ బొప్పన లు ఈ టోర్నమెంట్ విజయానికి తమ వంతు సహకారం అందించారు. సతీష్ త్రిపురనేని, పాండు చెంగలశెట్టి, అరవింద్ కోగంటి, సంతోష్ పిండి, సునీల్ ఆకులూరి, సునీల్ ఆరుమిల్లి, అరుల్ బాబు, వినోద్ బాలగురు, గోపి ఉలవ, శ్రీనివాస్ పిల్ల, సుమంత్ పోపూరి, సాయి, హరి, నాగ తదితర వాలంటీర్లు ఈ టోర్నమెంట్ విజయానికి కృషి చేసినందుకు నాట్స్ వారిని ప్రత్యేకంగా అభినందించింది. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు నాట్స్ అధ్యక్షులు మదన్ పాములపాటి, నాట్స్ మాజీ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ అరసాడ టోర్నమెంట్ విజేతలకు, రన్నర్లకు ట్రోఫీలను అందజేశారు.




# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వినాయక చవితి పూజ

తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్)(TCSS) ఆధ్వర్యంలో జూమ్ ద్వారా 7-Sep-2024 ఉదయం శ్రీ వినాయక చవితి పూజ కార్యక్రమం మరియు సాయంత్రం బాల వినాయక పూజ ను ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎంతో మంది భక్తులు కుటుంబ సమేతంగా ప్రత్యక్ష పూజలో పాల్గొన్నారు. సకల విఘ్నాలు తొలగి అందరి పై వినాయకుని ఆశీస్సులు ఉండాలని వినాయకుడిని కోరారు. ఈ పూజను ఇండియా నుండి మహబూబ్ నగర్ కు చెందిన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ పురోహితులు ఇరువంటి శ్రావణ్ కుమార్ శర్మ గారు అంతర్జాలం ద్వారా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి మరియు కోశాధికారి జూలూరి సంతోష్ కుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, గోనె నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి, కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొందుగుల రాము, నంగునూరి వెంకట రమణ, నడికట్ల భాస్కర్, రవి కృష్ణ విజాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు రోజా రమణి, శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు, సంతోష్ వర్మ మాదారపు, శశిధర్ రెడ్డి, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు మరియు మణికంఠ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అందరి పై శ్రీ వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ ఎల్లప్పుడు సొసైటీ వెన్నంటే ఉంటూ సహకారం అందిస్తున్న వారితో పాటు ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలియ జేశారు.

ఈ వేడుకలకు సహకారం అందించిన సంపంగి రియాలిటీ . ఇన్ఫ్రాస్ట్రక్చర్ ,ఏపీజే అభిరామి, ఏపీజే జువెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మై హోమ్ APAS బిల్డర్స్, ASBL కన్స్ట్రక్షన్ కంపెనీ, గారాంటో అకాడమీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్, మకుట డెవలపర్స్ , జీ ఆర్ టి అర్హాండ్స్ , లైవ్ స్పేస్ ఇంటీరియర్ & రేనోవేషన్స్ , SVS శ్రీవసుధ ట్రూ వెల్త్ ఇండియా మరియు ఎవోల్వ్ గార్లకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవ వేడుకలు

జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షుడు కృష్ణ లాం మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రవాసాం ధ్రుల నుంచి వచ్చిన స్పందన చూసి చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన వారందరినీ ఆయన అభినందించారు. జీడబ్ల్యూటీసీఎస్ స్వర్ణోత్సవ వేడుకలను కూడా విజయ వంతం చేయాలని కోరారు. ఈ పోటీలను కల్చరల్ వైస్ ప్రెసిడెంట్ సుష్మ అమృతలూరి, సెక్రటరీ శ్రీ విద్యా సోమతో పాటు టీం గణేష్ ముక్కనంద చెల్లువేది అమర్ అతికం, శ్రావణి వింజమూరి, నివేదిత చంద్రుపట్ల, శిరీష, పావని పూదోట తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సుశాంత్ మన్నె, రవి అడుసుమిల్లి, భాను మాగులూరి, శ్రీనివాస్ గంగ, పద్మజ బెవరా, చంద్ర మాలావతు, ఈసీ కమిటీ సభ్యులు నేతృత్వం వహించారు.









# న్యూ యార్క్ మహానగరంలో టైమ్ స్క్వేర్ కూడలిలో టిఎల్‌సిఎ న్యూయార్క్' ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచార కార్యక్రమం



అమెరికా లోని న్యూ యార్క్ మహానగరం లో, నిత్యం మహా రద్దీ గా కనిపించే 'THE CROSS ROADS OF THE WORLD' గా ప్రసిద్ధిగాంచిన TIME SQUARE కూడలిలో, తెలుగు వారు మరియు విదేశ పర్యాటకుల కరతాళ ధ్వనుల నడుమ –'భగవద్గీతా ఫౌండేషన్' వ్యవస్థాపకులు, గీతా గాన, ప్రవచన, ప్రచారకర్త డా ఎల్ వి గంగాధర శాస్త్రి గాత్రం లో, భగవద్గీత మారుమ్రోగింది. జై శ్రీరామ్, జై శ్రీకృష్ణ, భారత్ మాతా కి జై, జై తెలుగు తల్లి నినాదాలు మిన్ను ముట్టాయి ... 'తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (TLCA) న్యూయార్క్' వారి ఆహ్వానం మేరకు విశిష్ట అతిథి గా హాజరై (31.8. 2024)జ్యోతి ప్రకాశనం చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి సందేశం అందిస్తూ గీతా శ్లోకాలను గానం చేశారు. భగవద్గీతను ఈ దేశపు వాసులు కూడా గౌరవించారని చెబుతూ – న్యూ జెర్సీ లోని 'శాటన్ హాల్ యూనివర్సిటీ' లో MBA విద్యార్థులకు A JOURNEY OF TRANSFORMATION పేరుతో భగవద్గీతను పాఠ్యాంశం గా పెట్టడం, Apple కంపెనీ వ్యవస్థాపకుడు స్టీవ్ జాబ్స్ తన మరణానంతరం తన భౌతిక కాయాన్ని చూడడానికి వచ్చిన వారికి భగవద్గీత పంచిపెట్టమని తనవారికి చెప్పడం తనను కదిలించిన విషయాలని గంగాధర శాస్త్రి అన్నారు. ఈ సందర్భం గా గీత లోని 'యద్యదాచరతిశ్రేష్ఠః ' శ్లోకం తాత్పర్యం తో సహా గానం చేసి – ఇతరులకు స్ఫూర్తినిచ్చే స్థాయిలో ప్రతి ఒక్కరూ ఉత్తముడుగా ఎదగాలని ప్రపంచం లోని మానవులందరికీ సందేశం అందించే గీత మతాలకు అతీతమైన కర్తవ్య బోధ గా గుర్తించాలని గంగాధర శాస్త్రి అన్నారు. ఇది అమెరికా లోని తెలుగుసాంస్కృతిక సంఘాల చరిత్ర లోనే ఈ కార్యక్రమం అత్యంత అరుదైన ఘట్టమని, TIME SQUARE కూడలిలో తెలుగు కార్యక్రమానికి వేదిక లభించడం మరపురానిదని గంగాధర శాస్త్రి అన్నారు. "దేవనాగర భాష, భారత దేశానికి మాతృ భాష అయిన సంస్కృతాన్ని అంతే స్పష్టం గా ఉచ్చరించగలిగే వాడు తెలుగు వాడొక్కడే... భారత దేశం లో పుట్టినందుకు కృష్ణ గీత, తెలుగు వాడిగా పుట్టినందుకు పోతన పద్యం మీ పిల్లలకు నేర్పించి మన ఉనికిని చాటుకోండి... కూటి కోసం బయట ఇంగ్లిష్ మాట్లాడినప్పటికీ ఇంట్లో మాత్రం మాతృభాష లోనే సంభాషించండి. కేవలం సాంస్కృతిక ప్రదర్శనల కే తెలుగుని పరిమితం చేయకండి. మీ పిల్లలకు తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్పించండి. తెలుగు భాష గొప్పదనాన్ని తెలుగు వాడే మెచ్చుకుంటే అది గొప్పవిషయం కాకపోవచ్చు. కానీ కన్నడ సుస్పష్టం గా తెలిసిన శ్రీకృష్ణ దేవరాయలు సైతం తన 'ఆముక్తమాల్యద' గ్రంథం లో 'దేశభాషలందు తెలుగు లెస్స...' అని తెలుగు భాషను కీర్తించడం గొప్పవిషయం అని చెబుతూ గంగాధర శాస్త్రి తెలుగదేలయన్న పద్యం గానం చేశారు. తనను ఆహ్వానించిన TLCA అధ్యక్షులు శ్రీ కిరణ్ కుమార్, 'పద్మశ్రీ' పురస్కృత డా నోరి దత్తాత్రేయుడు, శ్రీ ఉదయ్ దొమ్మరాజు, శ్రీ సుమంత్ రామ్, పూర్ణ ప్రసాద్ అట్లూరి, శ్రీ నెహ్రూ, ఆల్బని తెలుగు సంఘం' అధ్యక్షులు శ్రీ వెంకట్ జాస్తి తదితరులకు కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెలియజేసారు. పిన్నలు, పెద్దలు ఆంధ్ర, తెలంగాణ కు చెందిన వివిధ కళా రూపాలతో ప్రదర్శించిన నృత్యాలను అభినందిస్తూ, భారత దేశం నుండి తీసుకు రావలసిన అవసరం లేనంత గా స్థానిక కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. మాతృదేశానికి దూరమైనా మాతృ సంస్కృతి ని కాపాడుతున్నందుకు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భం గా TLCA సభ్యులు శ్రీ గంగాధర శాస్త్రిని సత్కరించారు.

# ఛార్లెట్ లో విజయవంతమైన రాము వెనిగళ్ళ అభినందన సభ



గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నారైగా ఉన్న రాము వెనిగండ్ల తెలుగుదేశం, జనసేన, బిజెపి తరపున కూటమి అభ్యర్థిగా కృష్ణాజిల్లా గుడివాడ నుంచి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. విజయం సాధించిన తరువాత మొదటిసారిగా అమెరికాలోని ఛార్లెట్ కు వచ్చిన రాము వెనిగళ్ళకు అంబరాన్ని అంటేలా స్వాగతం పలకడంతోపాటు ఆత్మీయ సత్కారాన్ని ఘనంగా నిర్వహించారు. ఛార్లెట్ లో ఉన్న ఎన్నారై తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ అభినందన సభ, సత్కారం జరిగింది.

నార్త్ కరోలినాలోని హంటర్స్ విల్లే, గ్రీన్ మేనర్ ఫామ్స్‌లో జరిగిన ఈ అభినందన వేడుకల్లో వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు నాలుగువందల మంది ఛార్లెట్ ఎన్నారైలు పాల్గొన్నారు. చాలామంది కుటుంబంతో కలిసి రావడం నిర్వాహకులను సంతోషపరిచింది.

,తెలుగుదేశ వ్యవస్థాపక అధ్యక్షులు , ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు గారికి, నందమూరి హరికృష్ణ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి , శ్రీ రాము వెనిగండ్ల వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమంలో తానా తాజా మాజీ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాము వెనిగళ్ళ మాట్లాడుతూ, ఎన్నారైల ఆత్మీయ సత్కారం మరచిపోలేనిదన్నారు. అమెరికాలోని తెలుగు కమ్యూనిటీకి సేవలందిస్తూ, మరోవైపు జన్మభూమి ప్రగతికి తోడ్పాటును అందిస్తున్న ఎన్నారైల సేవలు మరువలేనివంటూ, తన గెలుపులో కూడా ఎన్నారైలు కీలక పాత్ర పోషించి గెలిపించారని, వారికి ధన్యవాదాలను ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికోసం, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని, రాష్ట్రంలో పెట్టుబడులను తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారని, ఈ విషయంలో ఎన్నారైలు కూడా ముందుకు వచ్చి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రంగాలకు అనుకూలమైన అవకాశాలు ఉన్నాయని, మానవవనరులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నందుకు ఎన్నారైలు పెట్టుబడులు పెట్టి రాష్ట్ర ప్రగతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నారైలు మాట్లాడుతూ, గత ప్రభుత్వ దౌర్జన్యాలు, ఆక్రమణలు, అవినీతిని సహించలేక ప్రజలు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పును ఇచ్చారని చెప్పారు. ఎన్నికల సమయంలో తాము కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేసేందుకు వెళ్ళినప్పుడు ప్రజలు చెప్పిన విషయాలను వారు వివరించి ఇప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.




## ఏపీలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధి కి సహకరించండి న్యూజెర్సీలో ఎన్నారైల ఆత్మీయ సమ్మేళనంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

కూటమి విజయంలో ఎన్నారై ల పాత్ర కీలకం

ఏపీలో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధి కి సహకరించండి న్యూజెర్సీలో ఎన్నారైల ఆత్మీయ సమ్మేళనంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కూటమి ప్రభుత్వ విజయంలో ఎన్నారై లు కీలక పాత్ర వహించారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించిన వెనిగండ్ల రాము ను న్యూజెర్సీలోని ఎన్నారైలు ఆత్మీయ అభినందనసభ శుక్రవారం నిర్వహించారు.మోన్మౌత్ జంక్షన్ లోని ఎంబెర్ బాంకెట్స్ లో న్యూ జెర్సీ కూటమి ఆధ్వర్యంలో జరిగిన ఈ అభినందన సభలో సుమారు నాలుగు వందలమందికి పైగా ఎన్నారైలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం, జై జనసేన, జై బీజేపీ అంటూ పలువురు నినాదాలు చేశారు. అనంతరం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎన్నారైలు గుడివాడ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించుటకు అనువుగా ఉంటుందని, ఏపీ లో పెట్టుబడులు పెట్టి గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఎన్నైరాల కృషి ఎంత చెప్పిన తక్కువ అని వారికి నా ప్రత్యేక అభినందనలు తెలపాలని గౌరవనీయులు చంద్ర బాబు నాయుడు గారు తెలిపారు అని రాము గారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధర్ గారపాటి , శ్రీహరి మందాడి, సమత కోగంటి, హరి ముత్యాల, రాధా నల్లమల్ల, జగదీశ్ యలమంచిలి, రాజా కసుకుర్తి తదితరులు ఎన్నికల సంగ్రామంలో తమ అనుభవాలని పంచుకున్నారు. కార్యక్రమంలో తానా తాజా మాజీ అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తెలంగాణ తెలుగుదేశం ఉపాధ్యక్షులు టి జి కె మూర్తి, సాయి కృష్ణ బొబ్బా, శ్రీనివాస్ ఓరుగంటి, సతీష్ మేకా, న్యూ జెర్సీ తెలుగుదేశం, జనసేన, భా జ పా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు తానా నిత్యావసర వస్తువులు పంపిణీ



తెలంగాణలో ఇటీవల తుఫాను వరద తాకిడికి గురై నష్టపోయిన ఖమ్మం రూరల్ మండలం ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు తానా ఫౌండేషన్ సభ్యులు చేయూత అందించారు. పాఠశాలలో చదువుతున్న 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిచి నిత్యావసర సరుకులు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన రూ.2.15 లక్షల మొత్తాన్ని తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి అందజేశారు. తానా ఫౌండేషన్ ద్వారా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ తరపున బాధ్యులు బండి నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సోమశేఖర శర్మ, ఖమ్మం అర్బన్ విద్యాధికారి రాములు, ఖమ్మం రూరల్ ఎంఈవో శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంసన్, బయ్యన బాబూరావు, బోనాల రామకృష్ణ, ఇతర ఫౌండేషన్ సభ్యులు కృష్ణా రావు, శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, 200 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అట్లాంటాలో రాము వెనిగళ్ళ సమావేశం సక్సెస్




అట్లాంటాలోని స్థానిక సంక్రాంతి రెస్టారెంట్ బాంక్వెట్ హాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. శ్రీనివాస్ నిమ్మగడ్డ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అట్లాంటా వాసి, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఐన వెనిగండ్ల రాము.. మొన్న ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా నిలబడి సుమారు 53 వేల పైచిలుకు మెజారిటీతో గెలిచి మొదట సారిగా అమెరికా పర్యటనలో భాగంగా అట్లాంటా విచ్చేసిన సందర్భంగా ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వందల కార్లతో ర్యాలీగా వెనిగండ్ల రామును సమావేశ మందిరానికి తీసుకొచ్చారు. తెలుగింటి ఆడపడుచులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విగ్రహానికి.. వెనిగండ్ల రాము, ఆయన శ్రీమతి సుఖద వెనిగండ్ల పూలమాలలు వేసి, నివాళుర్పించరు. అట్లాంటా నాయకులు శ్రీనివాస్ లావు , అంజయ్య చౌదరి లావు , మల్లిక్ మేదరమెట్ల , సతీష్ ముసునూరి, సురేష్ ధూళిపూడి వేదికను అలంకరించారు.

తానా తాజా మాజీ అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, ఎన్నారై అట్లాంటా టీడీపీ నాయకులు శ్రీనివాస్ లావు, మల్లిక్ మేదరమెట్ల , సతీష్ ముసునూరి. ఎన్నారై అట్లాంటా జనసేన నాయకులు సురేష్ ధూళిపూడి, సురేష్ కరోతు, బీజేపీ అట్లాంటా నాయకులు కార్తికేయ బందారు అతిథుల్ని ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమానికి సురేష్ పెద్ది, సుజాత ఆలోకం వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.గుడివాడ ఎమ్మెల్యే రాము వెనిగండ్ల మాట్లాడుతూ గత నాలుగు పర్యాయాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని గుడివాడ వాసుల కష్టాలను ప్రత్యక్షంగా చూశానని, తన అనుభవాలని సభికులకు శ్రీమతి సుఖద వెనిగండ్ల వివరించి ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధికి, మరీ ముఖ్యంగా గుడివాడ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గుడివాడ పుట్టిన ప్రదేశం కాగా.. తన ఉన్నతికి ఎంతో కారణమైన అట్లాంటా కూడా తనకి పుట్టిన ఊరుతో సమానమన్నారు. మీ అందరి ప్రేమ అభిమానాలు వెలకట్టలేనివి అని చెప్పారు.

తాను పుట్టిన గుడివాడలో వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నా కూడా ఇప్పుడు శాసన సభ్యుడిగా తనకి అవకాశం ఇచ్చిన టీడీపీ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి ఇతర కూటమి నాయకులకి ధన్యవాదములు తెలిపారు. తన గెలుపునకు అట్లాంటా మిత్రులు వెన్నుదన్నుగా నిలిచి ఎంతో వ్యయ ప్రయాసలతో గుడివాడ వరకు వచ్చి నైతిక మద్దతు తెలిపారని, వారందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు ద్వారానా తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. గుడివాడ ప్రజల రుణం ఈ జీవితం లో తీర్చుకోలేనని, వారి నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా గుడివాడ గడ్డను అభివృద్ధి అడ్డాగా మారుస్తానని తెలిపారు. గుడివాడ ప్రజలతో పాటూ అట్లాంటాలోని వారికీ కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. అట్లాంటా నాయకులు మాట్లాడతూ మనలో ఒకరు అయిన రాము.. ప్రజా సేవకి ముందుకు రావటం, టీడీపీ అవకాశం ఇవ్వటం, గుడివాడ ప్రజలు రామును అత్యంత మెజారిటీతో గెలిపించటం.. అట్లాంటా వాసులకి ఎంతో గర్వకారణమని చెప్పారు. రాము గెలిచాక ప్రపంచ నలుమూలల ఉన్న పరిచయస్తులు, అభిమానులు ఫోన్ చేసి రాము గురించి ఎంక్వైరీ చేస్తుంటే ఆ అనుభూతి వర్ణించలేమని చెప్పారు. రాముకు తమ సహాయ, సహకారాలు అన్ని వేళలా ఉంటాయన్నారు. చివరగా వ్యాఖ్యాతలు , సభికులు అడిగిన పలు ప్రశ్నలకి వెనిగండ్ల రాము దంపతులు ఎంతో విపులంగా సమాధానాలు చెప్పటం వచ్చిన అతిథుల్ని ఎంతో ఆకట్టుకుంది. ఈ ఆత్మీయ సభని విజయవంతం చేయడానికి సహకరించిన మురళి బొడ్డు, అనిల్ యలమంచిలి, మధుకర్ యార్లగడ్డ, వినయ్ మద్దినేని , భరత్ మద్దినేని మరియు మిత్రులందరికీ

# దేశ, విదేశాల్లో ఘనంగా బాలకృష్ణ స్వర్ణోత్సవం



బాలకృష్ణ సినిమా ఇండస్ట్రీలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. రంగ రంగ వైభవంగా సినీ స్వర్ణోత్సవ వేడుక హైదరాబాద్‌తోపాటు విదేశాల్లో కూడా ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి తెలుగు సినిమా సెలబ్రిటీస్ అందరూ హాజరై.. సినీ ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. తాతమ్మకల సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరో నందమూరి బాలకృష్ణ పరిచయమయ్యారు. సీనియర్ ఎన్టీఆర్ కుమారుడిగా అయినా.. నటనలో రాణించి తనకంటూ సొంత పేరు తెచ్చుకున్నారు. ఇమేజ్‌ను సృష్టించుకున్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎన్నో బ్లాక్ బస్టర్ విజయాలు అందించిన ఈ లెజెండ్.. ఈ సంవత్సరం తో సినీ రంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో తాజాగా సినీ సభ్యులందరూ.. నందమూరి బాలకృష్ణ కి రంగ రంగ వైభవంగా.. స్వర్ణోత్సవ వేడుకను జరిపారు. ఈ వేడుకకు సినీ తారలు అందరూ దిగి వచ్చారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌లో సెప్టెంబర్ 1న.. భారీ స్థాయిలో ఈ ఈవెంట్ ని జరిపింది. టాలీవుడ్ సెలబ్రిటీస్ తో పాటు.. ఇతర సినీ పరిశ్రమల నటినటులు, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు తరలివచ్చారు. బాలకృష్ణతో సినిమాలు చేసిన ఎంతోమందిదర్శకులతో పాటు సినీ హీరోలు చిరంజీవి, వెంకటేశ్, నాని, విజయ్ దేవరకొండ, ఉపేంద్ర, గోపీచంద్, శ్రీకాంత్, రానా, శివ రాజ్‌కుమార్, సిద్దు జొన్నలగడ్డ, అల్లరి నరేష్, నిర్మాతలు జెమినీ కిరణ్, డి సురేష్ బాబు.. హీరోయిన్స్ సుమలత, సుహాసిని, ఇంద్రజ, మాలశ్రీ, తదితరులు ఈవెంట్‌లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో అలనాటి రెబల్ స్టార్ దివంగత కృష్ణంరాజు.. సతీమణి శ్యామలా దేవి.. నందమూరి బాలకృష్ణను శాలువాతో సత్కరించారు. ఇక వీరందరితో పాటు బాలకృష్ణ కుటుంబ సభ్యులకు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఈ ఈవెంట్ కి విచ్చేసిన అతిథులు అందరూ స్టేజిపై మాట్లాడుతూ.. బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈవెంట్ లో 'వీరసింహారెడ్డి' సినిమాలోని 'జై బాలయ్య' సాంగ్ కి దర్శకుడు రాఘవేంద్రరావు ఓ స్టెప్పు వేసి.. అతిథులను అలరించారు. ఇక ఈ వేడుకకు వచ్చిన అతిథులను చిరంజీవితో కలిసి బాలకృష్ణ పలకరించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్ లో బాలకృష్ణ మాట్లాడుతూ..' క్రమశిక్షణ, సంస్కారం అనేది సినీ పరిశ్రమలో ఎంతో ప్రధానమైనవి. అక్కినేని నాగేశ్వరరావు గారు దగ్గర నుండి అదే నేర్చుకున్నాను. మేము అందరం సినీ పరిశ్రమలో పోటీగా నటిస్తూ ఉన్నప్పటికీ ఒక ఆరోగ్య పరమైన పోటీ మాత్రమే ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో.. నాకు అండగా ఉంటున్న నా భార్య వసుంధరకు ధన్యవాదాలు" అని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. రాష్ట్రంలో వర్షాల వల్ల నెలకొన్న పరిస్థితుల కారణంగా హాజరుకాలేపోతున్నానని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బాలకృష్ణకు శుభాకాంక్షలు




చెప్పారు.

### ఖతార్‌లో...

తెలుగు సినిమా రంగంలో ప్రవేశించి హీరో నందమూరి బాలకృష్ణ 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖతార్‌లోని ఆయన అభిమానులు పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయుకులు, శ్రేణులు భారీగా హాజరై 'జై బాలయ్య' నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. 1974లో 'తాతమ్మ కల' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించి అగ్ర కథానాయకుడిగా ఇప్పటికీ వెలుగొందడం విశేషమన్నారు. జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో నటించి పాత్రలకు ప్రాణం పోశారన్నారు. ఆయన మరిన్ని మంచి చిత్రాలతో ప్రజల ముందుకు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. రాజకీయాల్లోనూ రాణిస్తూ సేవా కార్యక్రమాలతో ప్రజల మనస్సులు గెలుచుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన గొట్టిపాటి రమణయ్య, మల్లిరెడ్డి సత్యనారాయణ, రమేష్ దాసరి, శాంతయ్య యలమంచిలి, రజని, ఇతర నాయకులకు అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.



### సింగపూర్‌లో...

తెలుగు చలనచిత్ర రంగంలో హీరో నందమూరి బాలకృష్ణ ప్రవేశించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగపూర్‌లోని ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అభిరుచులు ఫంక్షన్ హాల్‌లో సమావేశమైన 100 మందికి పైగా ఫ్యాన్స్.. కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. బాలయ్య సినీ కెరీర్ గురించి చర్చించారు. ఆయా చిత్రాలతో తమకున్న అనుభవాలను పంచుకున్నారు. ఆయన కెరీర్ కీలక పాత్ర పోషించిన పలువురు దర్శకులకు అభినందనలు తెలిపారు. పాతూరి రాంబాబు మాట్లాడుతూ.. కుటుంబవిలువలు, సామాజిక సేవ, కష్టపడి పనిచేసే స్వభావం.. ఇలా ఎన్నో గొప్ప విలువలు బాలకృష్ణ సొంతమన్నారు. ఈ విలువలను నేటితరం యువత కూడా ఆచరించాలని కోరారు. బాలకృష్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో అద్భుతమైన చిత్రాల్లో యాక్ట్ చేయాలని కోరుకుంటున్నామని ఆయనతోపాటు అభిమానులందరూ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బీమినేని వెంకట్, వెలగా బాలకృష్ణ, నాదెండ్ల మురళీ, గుడిపూడి మధు, అభిరుచులు




## తానా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సాంస్కృతిక కళా మహోత్సవం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహణలో సాంస్కృతిక కళా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆస్టిన్‌లో సౌత్ వెస్ట్ రీజియన్ కో ఆర్డినేటర్ సుమంత్ పుసులూరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 100 మంది శాస్త్రీయ నృత్యాలు, సినిమా డాన్సులు వంటి వివిధ సాంస్కృతిక కళలను ప్రదర్శించారు. కుటుంబసమేతంగా 400 మంది ఈ కార్యక్రమం వీక్షించటానికి పాల్గొన్నారు. ఇందులో భాగంగా తానా సాంస్కృతిక కళా మహోత్సవం కార్యక్రమ నిర్వహణలో శ్రీధర్ పోలవరపు, ప్రసాద్ కాకుమాను, బాలాజీ పర్వతనేని, లెనిన్ ఎర్రం, సతీష్ గన్నమనేని, సూరయ ముళ్ళపూడి, విగ్నేష్, సౌత్ వెస్ట్ రీజియన్ తానా వాలంటీర్స్ భాగస్వాములు అయ్యారు.

## దుబాయ్‌లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు యూఏఈ లో ఘనంగా జరిగాయి. గల్ఫ్ జనసేన పార్టీ నేషనల్ ఇన్‌ఛార్జ్ కేసరి త్రిమూర్తులు, కన్వీనర్లు ఎం చంద్రశేఖర్, సీహెచ్ రాందాస్ ఆధ్వర్యంలో పవన్ బర్త్ డే సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, పార్టీ గాజువాక ఇన్‌ఛార్జ్ కోన తాతారావు, మాడుగుల ఇన్‌ఛార్జ్ రాయపురెడ్డి కృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అతిథులు జనసేన బలోపేతానికి గల్ఫ్ విభాగం ఎంతో కృషి చేసిందన్నారు. గల్ఫ్ జనసేన ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిందని కొనియాడారు. నా సేనకు-నావంతు భాగంగా కోటి రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు. జనసేన ఈ విజయం కైవసం చేసుకోవడానికి ఎన్నో అటుపోటు లను తట్టుకుని పార్టీ నిలిచిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన నాయకులకు జాతీయ, ప్రాంతీయ కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు, జనసేన వీరమహిళలను సన్మానం చేశారు. ఈ జన్మదిన వేడుకలు కార్యక్రమానికి జనసేన కార్యకర్తలు, జన సైనికులు, వీరమహిళలు అలాగే పవన్ కళ్యాణ్ అభిమాను లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.



## 'దేవర' హిట్ అవడం ఖాయమేనా?

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర పార్ట్ 1'. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా సెప్టెంబర్ 27న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నాడు. కాగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. మొత్తానికి దేవర సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో షైన్ టామ్ చాకో, ప్రకాష్ రాజ్ లతో పాటు శ్రీకాంత్ తదితరులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఎన్టీఆర్ హీరోగా, కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం దేవర. ట్రిపులార్ వంటి భారీ విజయం తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న మూవీ, అలాగే ఆచార్య వంటి ఫ్లాఫ్ తర్వాత ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్న కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై భారీగా అంచనాలు ఉన్నాయి. అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో బాలీవుడ్ అగ్రహీరో సైఫ్ అలీఖాన్ నెగిటివ్ రోల్‌లో నటిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై అటు నార్త్‌లోనూ మంచి బజ్ ఏర్పడింది.

ఇక ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పాటలు సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెంచేశాయి. రికార్డ్ వ్యూస్‌తో సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఇదిలా ఉంటే తాజాగా దేవర చిత్రం మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓవర్‌సీస్‌లో ప్రీసేల్ టికెట్ బుక్సింగ్స్‌ను ప్రారంభించారు. సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో విదేశాల్లో ముందస్తు టికెట్ బుకింగ్స్ ప్రారంభించగా హాట్ కేకుల్లా టికెట్స్ అమ్ముడు పోయాయి.



# వరద బాధితులకు అండగా సినీ పరిశ్రమ

**తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు సినీ పరిశ్రమ నుంచి వరుసగా సాయం అందుతోంది. ఇప్పటికే పలువురు స్టార్ హీరోలు మొదలుకొని యంగ్ హీరోలు, హీరోయిన్లు, నిర్మాతలు, దర్శకులు వరద బాధితులకు అండగా నిలుస్తున్నారు.**

**మెగాస్టార్ చిరంజీవి** మరోసారి తన దాతృత్వ దయాన్ని చాటుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి విరాళం ప్రకటించారు. ఏపీ, తెలంగాణకు చెరో రూ. 50లక్షల చొప్పున కేటాయించారు. దీనికి సంబంధించి ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్** కూడా తనవంతు సాయం అందించాడు. తనవంతు సాయంగా ఇరు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెరో రూ.50 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించాడు.

**బాలకృష్ణ** రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్ కి 50 లక్షల చొప్పున ప్రకటించారు.

**వైజయంతీ మూవీస్ బ్యానర్** నుంచి నిన్న ఏపీ రాష్ట్ర వరద బాధితుల సహాయార్థం ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కి రూ.25 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. తాజాగా తెలంగాణ వరద బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20 లక్షల విరాళం ప్రకటించారు. దీంతో మరోసారి వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**అక్కినేని నాగార్జున** ఫ్యామిలీ భారీ విరాళంను ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెరో 50 లక్షల రూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్ కి విరాళంగా అందించారు.

**జూ.ఎన్టీఆర్** రూ.1 కోటి విరాళం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సం తనను కలచివేసిందని తనవంతుగా ఏపీ, తెలంగాణకు చెరో రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నట్లు జూ.ఎన్టీఆర్ వెల్లడించారు.

మరో నటుడు **విశ్వక్‌సేన్** ఏపీ, తెలంగాణ సీఎం సహాయనిధికి రూ.5 లక్షల చొప్పున విరాళం ప్రకటించగా, **సిద్ధు జొన్నలగడ్డ** చెరో రూ.15 లక్షల చొప్పున రూ.30 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రముఖ దర్శకుడు **త్రివిక్రమ్,** నిర్మాత ఎస్.రాధాకృష్ణ, నాగవంశీలు కలిసి రూ.50 లక్షల విరాళం ప్రకటించారు. ఇరు రాష్ట్రాలకు చెరో రూ.25 లక్షల చొప్పున సీఎం సహాయ నిధికి జమ చేశారు.

**పవన్ కళ్యాణ్** ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్ కు కోటి రూపాయలు విరాళం ప్రకటించారు.

**మహేష్ బాబు** రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్ కు 50 లక్షల చొప్పున ప్రకటించారు.

ఆయ్ మూవీ యూనిట్ వారం అంతా వచ్చే కలెక్షన్స్ లో 25 శాతం ఏపీ రిలీఫ్ ఫండ్ కు ప్రకటించారు.

**డైరెక్టర్ వెంకీ అట్లూరి** రెండు తెలుగు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్ కి 5 లక్షల చొప్పున ప్రకటించారు.

**అనన్య నాగళ్ళ** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్ కి 2.5 లక్షల చొప్పున ప్రకటించింది.

**యాంకర్ స్రవంతి** రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్ కి లక్ష రూపాయల చొప్పున ప్రకటించింది.

**పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్** కూడా విరాళం ప్రకటించారు. ప్రభాస్ రూ.2 కోట్లు, అల్లు అర్జున్ రూ.కోటి విరాళంగా ఇచ్చారు. ఏపీ, తెలంగాణకు చెరో రూ.కోటి ఇస్తున్నట్లు ప్రభాస్ ప్రకటించగా.. చెరో రూ.50 లక్షలు ఇస్తున్నట్లు అల్లు అర్జున్ తెలిపారు.



## టాలీవుడ్ యాక్షన్ ప్లాన్


ఎప్పుడు ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినీ పరిశ్రమ చేయ-బోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.."విజయవాడ, ఖమ్మంలో వరదలు రావడం వల్ల చాలా మంది బాధ పడుతున్నారు. ఇలాంటి విపత్తులు ఎప్పుడు వచ్చినా సాయం చేసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. అలాగే ఈసారి కూడా ఎలాంటి సహాయసహకారాలు చేస్తే బాగుంటుంది అనేదానిపై చర్చించాము. ఫిల్మ్ ఛాంబర్ తరపున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ.25 లక్షలు, అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి 10 లక్షలు, తెలంగాణకు 10 లక్షలు, అలాగే ఫెడరేషన్ తరపున చెరో 5 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం ఇవ్వాలనుకునేవారు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు" అని తెలిపారు. సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు మాట్లాడుతూ.."ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మన పరిశ్రమ ఆదుకునే విషయంలో ముందుంటుంది. ఇప్పుడు కూడా సినీ పరిశ్రమ అండగా ఉంటుంది. డబ్బు రూపంలోనే కాకుండా నిత్యావసరాలను కూడా అందించే ప్రయత్నం చేస్తాం. మా కుటుంబం నుంచి కోటి రూపాయలు అందిస్తున్నాం. ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అని చెప్పారు. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ.."మేము ఈ స్థాయికి రావడానికి కారణం ప్రజల ఆదరణే. ఇప్పుడు వాళ్లు కష్టాల్లో ఉన్నారు. ఇలాంటి సమయంలో మనం వాళ్లను ఆదుకోవాలి. అలాగే మాకు ఎప్పుడూ అండగా ఉండే ప్రభుత్వాలకు మద్దతును తెలియజేయడానికే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశాం." అని చెప్పారు. ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ.."తెలుగు రాష్ట్రాల్లో వరదల గురించి అందరికీ తెలిసిందే. ఇప్పటికే చాలామంది హీరోలు విరాళాలు అందించారు. మా నిర్మాణ సంస్థ నుంచి రెండు రాష్ట్రాలకు చెరో పాతిక లక్షలు ఇస్తున్నాం. ఇండస్ట్రీలోని అందరూ ముందుకు వచ్చి ఫెడరేషన్ నంబర్‌కు విరాళాలు అందించాలని కోరుతున్నాం. తద్వారా వచ్చిన విరాళాలను ప్రభుత్వాలకు అందిస్తాం" అని చెప్పారు. ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ.."రేపు అన్ని యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఒకరోజు వేతనం ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నాం.

# WHY GACHIBOWLI?

ASBL LOFT

STARTING AT
₹ 1.86 Cr

## Hyd property market sees 11% increase in demand as per 2023 data








Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

## Property rates in Gachibowli show a significant rise recently, good for resale and rental opportunities






📞 080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


'CHERRY-ON-THE-TOP'
AMENITIES
EVERYTHING AT YOUR DOORSTEP FOR MAXIMUM CONVENIENCE
ASBL
LOFT
Co-Working Spaces
For an effortless WFH experience so that you never lack productivity again
Guest Experience
Grand arrival in the luxurious lobby, spacious banquet hall and exceptional guest rooms
Practical Amenities
To make daily chores easier, we have a supermarket, salon, ATM, locker facilities and many more such amenities
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761